

## హైడ్రా ఆర్డినెన్స్‌పై పిటీషన్!

రేవంత్ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

2లో

APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



## ఏ పార్టీ చూసిన ఏమున్నది గర్వకారణం

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 26-10-2024 | సంపుటి : 15 | సంచిక : 116 | పేజీలు : 12 | వెల : 5/-



# మూసీ పేదరికాన్ని పెంచే ప్రాజెక్ట్..

**నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్ :**
తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం ప్రచార ప్రవాహమైన మెయిన్ స్ట్రీమ్ మీడియా ప్రతినిధులు దక్షిణ కొరియా పర్యటన పూర్తయింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపి చామల కిరణ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మేయర్, పలువురు శ్యాసనసభ్యులు, జిహెచ్ఎంసి, మూసీ రివర్ ఫ్రంట్ అధికారులు దక్షిణ కొరియాలో సోమవారం నుంచి గురువారం వరకు ఇంచియాన్ నగరంలో భాగమైన చియోంగ్న, సాంగడో, యెుంగ్ జోంగ్ మూడు అంతర్జాతీయ స్మార్ట్ సిటీలను సందర్శించారు. మూసీ ప్రక్షాళన, నది పునరుజ్జీవం నేపథ్యంలో దక్షిణ కొరియా రాజధాని సియోల్ లోని జరిగిన అభివృద్ధిని ఈ బృందం అధ్యయనం చేసే పనిలో పండింది. అక్కడ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని సైతం ఈ బృందం వీక్షించింది. మూసి ప్రక్షాళన రెండు విడతలుగా చేయనున్నట్లు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మొదటి దశలో మూసి నది ప్రవహిక ప్రాంతం వ్యర్థాలను తొలగింపు, రెండు వైపులా గోడలు, కట్టలు నిర్మించనున్నారు. రెండో దశలో నదికి రెండు వైపులా బఫర్ జూన్ పరిధిలో యాభై మీటర్ల మేర రోడ్డు లేదా అంతకుమించిన స్థాయిలో పనులు జరుగుతాయని తెలుస్తోంది. ఇప్పటికే మూసి ప్రవహిక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను వివిధ చోట్లకు తరలించినట్లు వారి సంఖ్య ప్రభుత్వం లెక్కల ప్రకారం కేవలం 1600 కుటుంబాలు మాత్రమే ఉన్నట్లు వారిలో కొందరికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపు జరిగినట్లు పేర్కొన్నారు. రెండో దశలో జరుగు పనులకు బాధితులు సంఖ్య 13000 కుటుంబాలు ఉండనున్నట్లు వారందరికీ రింగ్ రోడ్డు సమీపంలో 150 నుండి 200 గజాల స్థలం ఇచ్చే ఆలోచనలో ఉన్నట్లు ఇప్పటికే మంత్రులు ప్రకటన చేశారు. పంచభక్ష్య పరమాన్నాలను పుష్టిగా తిన్న తర్వాత చేతి వేళ్ళకు అంటుకున్న మెతుకులను విదిల్చినట్లుగా నిన్నటి దాకా నగరం నీడలో తల దాచుకున్న పేద మధ్య తరగతి ప్రజలు ఉప్పెనలా వచ్చిన మూసి ప్రాజెక్ట్ తో నిరాశ్రయులయ్యారు. వాస్తవానికి బాధితులు సంఖ్య ప్రభుత్వ లెక్కలకు మించి లక్షల సంఖ్యలో ఉందని నెత్తి నోరు కొట్టుకొని ప్రజలు మొత్తుకుంటున్న వినేవారు కరువయ్యారు. బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి వెళ్లడం అసలు ఇష్టం లేదని తెలుస్తోంది. అంతేకాకుండా రెండో దశలో జరుగనున్న పనులకు ప్రభుత్వ లెక్కల ప్రకారం 13000 కుటుంబాలకు రింగ్ రోడ్డు వద్ద 150 లేదా 200 గజాల స్థలం ఇవ్వడం అనేది ప్రభుత్వానికె ఓ సవాల్ అయితే మూసి పరిసరాల్లో ఉంటాం తప్ప వేరే చోటికి వెళ్ళాము అని బాధితులు అనడం కనిపిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యల రీత్యా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంపశయ్య పై ఉందని చెప్పకనే చెప్పినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గడిచిన పది నెలల వ్యవధిలో

మిగతా 2వ పేజీలో...

## ఆ బాంబులు పేలేందుకు
# మహూర్తం ఫిక్స్!

- సీఎం రేవంత్ చేతిలో ముఖ్యనేతల లిస్ట్!
- కీలక ఆధారాలతో సహా అన్ని ఫైళ్లు సిద్ధం.
- ఫోన్ ట్యాపింగ్, ధరణి, భూఅక్రమాల పైనే ఫోకస్!



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో ఏడాదికాలంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. పదేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పదేళ్లు తెలంగాణను పాలించడమే కాకుండా కాంగ్రెస్‌ను బలహీన పర్చేందుకు అనేక కుట్రలు చేసింది. ఎమ్మెల్యేలను చీల్చి గత అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హెూదా దక్కకుండా చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని ఎండగట్టేందుకు అధికార పార్టీ అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే కాళేశ్వరంలో అవినీతి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్‌తోపాటు భూ దందాలు, అక్రమాలపై దృష్టిపెట్టింది. ఇప్పటికే కాళేశ్వరం, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై విచారణ జరుగుతోంది. మరోవైపు ధరణిలో అక్రమాల నిగ్గు తేల్చేపనిలో ప్రభుత్వం ఉంది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గత ప్రభుత్వం లోకి కీలక నేతల మెడకు చుట్టుకోవడం ఖాయం అన్న అభిప్రాయం ఉంది. ఈ తరుణంలో పొంగులేటి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. మంత్రి వ్యాఖ్యలతో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంది. ఇప్పుడు బాంబులు పేలే లిస్ట్ సీఎం రేవంత్‌రెడ్డి చేతిలో ఉంది. మొదట పేలే బాంబాబు ఏంటి అన్నది ఉత్కంఠగా మారింది.
కీలక ఆధారాలతో సహా అన్ని ఫైళ్లు సిద్ధం తెలంగాణలో కీలక నేతల అరెస్టులు ఖాయం అనే చర్చలు ఊపందుకున్నాయి. ఈమేరకు బీఆర్ఎస్ నేతలు అక్రమాలపై ఫైళ్లు సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం రూపొందిచిన జాబితాలో గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నేతల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. నవంబర్ తొలి వారంలో వరుస పరిణామాలు ఉంఆయని ముఖ్య నేతలు లీకులు ఇస్తున్నారు. దీంతో గులాబీ నేతల్లో గుబులు మొదలైంది.

### ఫోన్ ట్యాపింగ్, ధరణి, భూఅక్రమాల పైనే ఫోకస్!

కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన పది నెలలుగా బీఆర్ఎస్ నేతల

మిగతా 2వ పేజీలో...



# మా టైం బాగాలేదు!

- తప్పక సర్దుకు పోతున్నామన్న జగ్గారెడ్డి
- జీవన్ రెడ్డి ఆవేదనచూసి చాలా బాధకలిగింది
- సమయం వచ్చినప్పుడు ఆయన వెంట ఉంటా

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు ఇటీవల జగిత్యాలలో దారుణ హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన తీవ్ర కలత చెందారు. రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ పాలన సాగుతున్నా జగిత్యాలలో మాత్రం బీఆర్ఎస్ పాలన సాగుతుందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపుల వల్లే ఈ దారుణం చోటు చేసుకుందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానానికి సైతం లేఖ రాశారు. అలాంటి వేళ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి శుక్రవారం స్పందించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన మీడియాలో చూసిన తర్వాత తనకు చాలా బాధకలిగిందన్నారు. ఆయన విషయంలో ఏం జరుగుతుందో? తనకు అర్థం అవ్వడం లేదు. ఏం మాట్లాడాలో? కూడా

మిగతా 2వ పేజీలో...

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- పర్యావరణాన్ని పరిరక్షణ మనందరి బాధ్యత
- ఖమ్మం బౌద్ధ స్తూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది
- విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్ నిర్వహణను అభినందించిన గవర్నర్
- కలెక్టరేట్లో అధికారులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి :**
ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్25: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. ఖమ్మం జిల్లా

మిగతా 2వ పేజీలో...


# తహసీల్దార్ నిర్లక్ష్యంతో ఎర్రగొండపాలెంలో ఆక్రమణలు?

- డ్వాక్రా మహిళా మార్టు స్థలాన్నే ఏకంగా కబ్జా..?
- అడవులలో నివాశించే గిరిపుత్రుల పేర్లతో వైసీపీలో కొందరు నేతలు వీధినాటకాలు..?
- ఈ నకిలీ గిరిపుత్రుడ్ని ఉధ్యోగం నుండి వెంటనే తొలిగించాలి : ప్రభాకర్ రెడ్డి
- ఎర్రగొండపాలెంలో సర్కారు స్థలాలు కబ్జా
- కోట్ల రూపాయల విలువైన భూములకు ఎసరు
- గ్రంథాలయం,కమ్యూనిటీ హాల్‌ల కోసం వదిలేసిన స్థలాల కబ్జా
- పట్టణంలో నిర్భయంగా ఆక్రమణల దందా
- పట్టించుకోని గ్రామపంచాయితీ,రెవెన్యూ,ప్రజా పరిషత్తు అధికారులు

లోపలి పేజీలో..




- బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరి వార్త



# రోడ్డు ప్రమాదం చూసి చలించిన కేటీఆర్

- స్వయంగా రంగంలోకి దిగి!
- గాయపడ్డ వ్యక్తుల్ని ఎస్కార్ట్ వాహనంలో ఆస్పత్రికి పంపించి!
- విద్యుత్ చార్జీల పెంపుపై కేటీఆర్ ఆగ్రహం

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
విద్యుత్ ఛార్జీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెంచుతున్న నేపథ్యంలో ఈఆర్సీ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తన సొంత నియోజకవర్గం సిరిసిల్లకు వెళ్లారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన కేటీఆర్ మార్గమధ్యలో ఓ రోడ్డు ప్రమాదాన్ని చూసి తన కాన్వాయ్‌ను ఆపివేశారు. వెంటనే కిందకు దిగి సహాయ చర్యలు చేపట్టారు. కేటీఆర్ చూపిన మానవత్వం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గం సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు శుక్రవారం వస్తుండగా మార్గమధ్యలో సిరిసిల్ల నుంచి 15 కిలోమీటర్ల దూరంలో జిల్లెల్ల వద్ద ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు విలవిలలాడుతున్నారు. వెంటనే అదిచూసి కేటీఆర్ చలించిపోయారు వెంటనే స్పందించి గాయపడిన వ్యక్తులను తన ఎస్కార్ట్ వాహనంలో సిరిసిల్లలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కిందపడి గాయాలతో చెట్టు కింద విలవిలలాడుతున్న వ్యక్తిని చూసి కేటీఆర్ చూడలేక పోయారు.వెంటనే చూపు తిప్పుకుని వారికి వెంటనే సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం స్థానిక పోలీసులకు ప్రమాద విషయం సమాచారం అందించారు. బాధితులను ఆస్పత్రికి తరలించే వరకు కేటీఆర్ ప్రయత్నాలు చేశారు.

### విద్యుత్ చార్జీల పెంపుపై కేటీఆర్ ఆగ్రహం

అంతకుముందు సిరిసిల్లలో నిర్వహించిన ఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ గట్టిగా వాదనలు వినిపించారు. అసలు ఛార్జీలు పెంచవద్దని కోరారు. తెలంగాణ అభివృద్ధికి

మిగతా 2వ పేజీలో...



# సీయోల్ నుంచి దిగారు!

- హైదరాబాద్ చేరుకున్న మంత్రుల బృందం
- నదుల అధ్యయనం కోసం కొరియా టూర్

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
నదుల అధ్యయనం కోసం కొరియా లోని సియోల్ పర్యటన కు వెళ్లిన తెలంగాణ మంత్రుల బృందం శుక్రవారం ఉదయం హైదరాబాద్ కు చేరుకుంది. నగరంలోని మూసీ నదికి పునరుజ్జీవం కోసం రాష్ట్ర మంత్రుల బృందం సియోల్లోని నదుల అభివృద్ధిని అధ్యయనం చేసేందుకు ఆ దేశంలో పర్యటించిన విషయం తెలిసిందే! మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రెడ్డిలతో కూడిన బృందం పర్యటన ముగించుకుని తాజాగా నగరానికి చేరుకుంది. ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న పొంగులేటి, పొన్నం, ప్రభుత్వ సలహదారుడు నరేందర్ రెడ్డి, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యదయ్యల బృందానికి గ్రంథాలయ సంస్థ చెర్మన్ మధుసుదన్ రెడ్డి, మాజీ కార్పోరేషన్ చెర్మన్ రవిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సియోల్ పర్యటనలో భాగంగా వీరంతా చియంగ్ చూ నది, హాన్ నది పునరుజ్జీవ ప్రాజెక్ట్ లను సందర్శించారు. హాన్ నది సియోల్? నగరంలో 40 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది.

# ఏ పార్టీ చూసిన ఏమున్నది గర్వకారణం

- అన్ని పార్టీల్లో అగ్రకుల నాయకత్వమే కదా ?
- అందుకే 29 జి.ఓ పై స్పందించని పార్టీలు
- ఎస్సీ, ఎస్టీ, బి.సిలకు తీరని అన్యాయం

**నీలగిరి. వార్త - పొలిటికల్ బ్యూరో పోతుల పరంథాం కుమార్:**
ఎక్కడైతే దోపిడీ, దౌర్జన్యం, అణిచి వేత ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందో అక్కడ బాధితుల్లో నిరసన పెరుగుతుంది. ఆ నిరసన క్రమేణా ఉద్యమంగా మారి విప్లవంగా రూపాంతరం చెందుతుంది. ఇందుకు నిదర్శనాలుగా సాయుధ తెలంగాణ పోరాటం, నక్సల్ బరి ఉద్యమం, మహత్తర శ్రీకాకుళం పోరాటం, తెలంగాణ ఏం.ల్ పార్టీల సాయుధ పోరాటాలు, సింగరేణి సమ్మె సైరన్ లను ఉదాహరణగా పేర్కొనవచ్చు. కాగా ఇప్పుడు తాజాగా 29 జి.ఓ తీసుకువచ్చి అంబేద్కర్ అందించిన ఫలాలను సైతం బడుగు బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఒక బి.సి నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ ఉన్న ఈ అన్యాయాన్ని నిలువరించ లేక పోతున్నారు.
55 జి ఓ ఎందుకు రద్దు 29 జి.ఓ.లో ఏమున్నది?
తెలంగాణ రాష్ట్రం సిద్ధించినాక మొదటిసారి గ్రూప్ 1 పరీక్షలు జరుగుతున్నాయి. ఇంతకంటే దౌర్భాగ్యం రాష్ట్రంలో మరొకటి లేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చినా కారణంగానే టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. కానీ రాష్ట్ర ప్రయోజనాలు విస్మరించింది అనేందుకు ఈ ఒక్క నిదర్శనం చాలు. ఉమ్మడి రాష్ట్రంలో 2011లో చివరి గ్రూప్ వన్ నోటిఫికేషన్ వచ్చింది. అనేక ఆటంకాలు, కోర్టులను ఆశ్రయించడంతో ఎట్టకేలకు 2016లో భర్తీ అయ్యాయి. మళ్ళీ తెలంగాణ ప్రభుత్వం 2022 ఏప్రిల్ లో 503 పోస్ట్ లతో నోటిఫికేషన్ ఇచ్చింది. ఐతే ప్రిలిమరి పరీక్షల తదుపరి ప్రశ్న పత్రాలు లీక్ కావడంతో పరీక్షలు రద్దు అయ్యాయి. మళ్ళీ 2023 జూన్ లో నోటిఫికేషన్ ఎన్నికల ముందు వచ్చిన బయోమెట్రిక్ కారణంగా రద్దు అయ్యాయి. ఇలా రెండు సార్లు టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో



రద్దు అయ్యాయి. కాగా కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం మరో 60 పోస్టు పెంచుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 19న 563 పోస్ట్ లో భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 9 నుంచి ప్రిలిమరి అక్టోబర్ నుంచి మెన్స్ జరిగాయి. ఇంతవరకు బాగానే ఉన్నది. కానీ అంతవరకు వున్న జీ.ఓ 55ను రద్దు చేసి ఫిబ్రవరి 8న జి.ఓ 29 తీసుకువచ్చి బడుగు బలహీనర్గాలకు అన్యాయం చేసింది. ఇదివరకు 55 జీ.ఓ ప్రకారం ఎస్సీ.లకు 15 శాతం, ఎస్.టిలకు 7.5, ఓ.బి.సిలకు 27 ఈ డబ్లు ఎస్.లకు 10 శాతం రిజర్వేషన్ వుండేది. ఇది ప్రతిభ గల ఎస్.సి, బి.సి, ఎస్.టిలకు మెరిట్ ఆధారంగా జనరల్ లో కూడా ఉద్యోగాలు పొందే అవకాశం ఉండేది. కానీ ఈ కొత్త జి.ఓ 29 ప్రకారం రిజర్వేషన్ పొందే వారిని రిజర్వేషన్ కే పరిమితం చేసి జనరల్ లో అవకాశం లేకుండా అన్యాయం చేసింది ఈ ప్రభుత్వం. దీని వలన 10 శాతం కోటతో పాటు జనరల్ ఉద్యోగాలను మొత్తం పొందే అర్హత అగ్రకులాలకు దక్కుతుంది. జనాభాలో 15 శాతం కూడా లేని ఈ అగ్రకులాలకు బడుగు బహీనవర్గాల నోటి కాడి బుక్కను తీసుకెళ్ళి అగ్రకులాలకు వడ్డిస్తున్నది. వాస్తవానికి 1.50 నిష్పత్తి ప్రకారం 28 160 మందిని ఎంపిక చేయాల్సి ఉండగా 31 383కి పెరిగి ఓ.సిలకు మేలు జరుగుతుండగా బలహీనవర్గాలకు తీరని అన్యాయం జరుగుతున్నదని. అందుకే 29 జి.ఓ రద్దు చేయాలని ఉద్యమం లేచింది. అయితే ఉవ్వెత్తున ఎగసి పడాల్సిన ఈ ఉద్యమం నామ మాత్రంగా జరగడానికి కారణం అన్ని పార్టీలలో ఓ.సిల నాయకత్వమే ఉండడం కారణం. ఈ 29 జి.ఓ వచ్చి 8 నెలలు గడుస్తున్నా బి.సి, ఎస్.సి, ఎస్.టి నాయకులు కూడా పెద్దగా పట్టించు కోలేదని ఆరోపణలు వస్తున్నాయి. చివరి ఘడియల్లో కోర్టు మెట్లు ఎక్కడం వలన ప్రయోజనం కలగ లేదు. ఇక రాజకీయ పార్టీల విషయానికి వస్తే, టీఆర్ఎస్, భాజపా, కమ్యూనిస్టుల నాయకులు కూడా అగ్ర కులాలకు చెందిన వారు కావడం వలన పట్టించు కోవడం లేదు అనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. పారీలు ఏ వైనా, ప్రభుత్వాలు ఏమైనా పాలకులు మాత్రం ఆ రెండు కులాల వారే కదా? వడ్డించే వారు మన వారు అయితే ఏ మూలన కూర్చున్న మనకు దక్కేవి దక్కుతాయి అనే విధంగా పాలన సాగుతున్నది. కానీ ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం కదా ! ఇప్పటి వరకు ఉమ్మడి ఆంధ్రా ప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం వచ్చినాక కూడా పాలించింది రెడ్డి, వెలమ, కమ్మ, వైశ్య లాంటి అగ్ర కులాల వారే తప్ప, ఒక్క బి.సి నేతకు ఇప్పటి వరకు పాలించే అవకాశం దక్క లేదు.

**విద్యార్థి సంఘాల లో స్తబ్దత**
ఒకప్పుడు, విద్యా ఉద్యోగాలకు సంబంధించిన సమస్యల మీద విద్యార్థి సంఘాలు ఉద్యమాలు చేసేవి. అప్పుడు విద్యార్థి ఉద్యమాలకు ప్రభుత్వాలు సైతం బయపడేవి. విద్యార్థి నాయకులతో చర్చలు జరిపినా ఉదాంతాలు ఎన్నో ఉన్నాయి. కానీ ఇప్పుడు..? ఆర్.స్.యు, పి.డి.ఎస్.యు, డి.ఫ్.ఓ, ఎస్.ఎఫ్.ఐ, ఏ.ఐ.ఎస్.ఎఫ్ లాంటి సంఘాలు పోరాటాలు చేసేవి. ఇందులో ఒక ఆర్.స్.యు మినహా అన్ని సంఘాలు ఇప్పుడు బహిరంగంగానే పని చేస్తున్నాయి. కానీ 29 జి.ఓ మీదా ఆశించిన స్థాయిలో స్పందించకుండా బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నాయి. ఇది చారిత్రాత్మక తప్పిదం కాకుండానే అందరూ సమీక్ష, ఆత్మ విమర్శ చేసుకుంటే బాగుంటుంది.

# కార్మిక సంఘాల సహకారం అవసరం

## సీఎండీ ఎన్.బలరామ్.



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
ఉత్పత్తి, రక్షణతో పాటు సింగరేణి విస్తరణకు కార్మిక సంఘాల సహకారం అవసరం అని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం సాయంత్రం జరిగిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక నాయకుల నాలుగు రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో బలరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులు పూర్తి పనిగంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడడంలో కార్మిక సంఘాలు కూడా తోడ్పాటు అందించాలన్నారు. ఈ ఏడాదికి నిర్దేశిత 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి కార్మికులను మరింత చైతన్య పరచాలని సూచించారు. ఉత్పాదకత పెరిగితేనే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో సింగరేణి సంస్థ వంద మిలియన్ టన్నుల లక్ష్యంతో ముందుకు సాగుతుందని, అలాగే వ్యాపార విస్తరణలో భాగంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతుందని అన్నారు. సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలకు కార్మిక సంఘాలు సంపూర్ణ సహకారం అందించాల్సి ఉంటుందన్నారు. సింగరేణికి ఆర్థిక పరిపుష్టి కలిగించడం కోసమే వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచిన పక్షంలో కోల్ ఇండియా తరహాలో ఆధునిక టెక్నాలజీ, ఉత్పాదకత పెంపుదల వంటి అంశాలపై పరిశీలన జరపడానికి కార్మిక సంఘాల నాయకులను విదేశీ పర్యటనకు పంపించే విషయమై ఆలోచన చేస్తామని చెప్పారు. మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ శిబిరం కార్మిక నాయకుల నాయకత్వ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజకుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ ప్రసాద్ ప్రసంగించారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వరరావు స్వాగతం పలకగా కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం. సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ పర్సనల్ కవితా నాయుడు ఏజీఎం లక్ష్మీనారాయణ డీజీఎంలు అజయ్ కుమార్ రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సింగరేణి మానవ వనరుల అభివృద్ధి విభాగం, పారిశ్రామిక సంబంధాల విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సీఎండీ ఎన్. బలరామ్ సర్టిఫికెట్ లను అందజేశారు.

# మా టైం బాగాలేదు!

మొదటిపేజీ తరువాయి..

అర్థం కావడం లేదని చెప్పారు. ఈ వయస్సులో జీవన్ రెడ్డికి ఇంతటి ఆవేదన ఏమిటని తన మనస్సు కలుక్కుమందన్నారు. జీవన్‌రెడ్డికి జగ్గారెడ్డి అండగా ఉన్నాడని చెప్పడానికి తన మనసు లో మాట మీ మీడియా ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఐతే తాను ఎవరిని తప్పుపట్టడం లేదని పేర్కొన్నారు. కానీ తాను ఒంటరినని అనుకోవద్దని ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి ఆయన సూచించారు. సమయం వచ్చినప్పుడు జీవన్‌రెడ్డి వెంట జగ్గారెడ్డి ఉంటాడని చెప్పారు. జీవన్ రెడ్డి పక్కా కాంగ్రెస్ వాది అని కానీ ఆయన జీవితమంతా కష్టాలేనని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఆయన నిత్యం ప్రజల మధ్య ఉంటారన్నారు. అలాంటి ఆయన్ని జగిత్యాల ప్రజలు ఎందుకు ఒడగొట్టారో కూడా తనకు అర్థం కావడం లేదన్నారు. అలాగే సంగారెడ్డిలో తాను ఎంతో అభివృద్ధి చేశానని అయినా తనను సైతం ఎందుకు ఓడగొట్టారో?అర్థం కావడం లేదని జగ్గారెడ్డి సందేహం వ్యక్తం చేశారు. తాను పార్టీని కానీ ప్రజలను కానీ తప్పుపట్టడం లేదన్నారు. తమ టైం బాగోలేదని ఎవరేం చేస్తామని అందుకే సర్దుకు పోతున్నామని వివరించారు. ఇక ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి తన వయస్సుకు తేడా ఉందన్నారు. ఈ వయసులో ఆయనకు ఇలాంటి రాజకీయ ఇబ్బందులు రావడం నిజంగా బాధాకరంగా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో జీవన్‌రెడ్డి సమస్యకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు పార్టీ అగ్రనేత రాహూల్ గాంధీని మీడియా ముఖంగా జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు.




# హైడ్రా ఆర్డినెన్స్‌పై పిటీషన్!

- రేవంత్ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు
- మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పిల్ దాఖలు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు కుంటలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ హైడ్రాపై హైకోర్టులో మరో కేసు పడింది. హైడ్రాకు విశేష అధికారాల్ని కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్ట విరుద్ధమని మాజీ కార్పొరేటర్, పిటీ షనర్ మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పిల్ దాఖలు చేశారు. తాజాగా ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు తాజాగా నోటీసులు ఇచ్చింది.



# ఆగిన ఆదర్శమూర్తి శ్వాస..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
ఆదర్శమూర్తి గిరిజనుల గుండెకాయ లాంటి గుస్సాడీ గురువు, నాట్య ప్రదర్శనలో అపార నైపుణ్యం కలిగిన కనకరాజు 79 శుక్రవారం రాత్రి అనారోగ్యంతో కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామంలో మృతి చెందారు. 59 ఏళ్ళుగా గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ, యువతకు శిక్షణ ఇస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన కనకరాజుకు 2021లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అందుకున్నారు. గిరిజనుల ఆదర్శమూర్తి కనకరాజు మృతితో గొండ్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శనివారం మధ్యాహ్నం మర్లవాయి గ్రామంలో ఆదివాసీల సంప్రదాయానుసారంగా అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు కనకరాజు కూతురు కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ తెలిపారు.

# మూసీ పేదరికాన్ని పెంచే ప్రాజెక్ట్..

మొదటిపేజీ తరువాయి..

కేవలం మండల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను మహానగరంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలు నిర్వహించడం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం పట్ల ప్రజల నుంచి ఇప్పటికే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నిరు పేదలకు ప్రభుత్వ నీటి మూటలే దిక్కు..**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలకు ఆశించిన స్థాయిలో మంచికి అంటే చెడు జరుగుతోందని రాష్ట్ర వ్యాప్తంగా ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు దృష్టి మరలింపు కార్యక్రమాలు చేపడుతున్నా అన్నిటినీ ప్రజలు గమనించడం చూస్తే ప్రజలు చైతన్య మూర్తులు అనడానికి సందేహం అక్కర్లేదు అనిపిస్తుంది. పదేళ్ల తెరాస పాలనలో తెలంగాణ రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటే రాష్ట్రాన్ని అప్పుల్లో అగ్రభాగాన నిలిపింది. భూమి, గూడు లేని నిరుపేదలు, నిరుద్యోగులు కుటుంబాలకు కుటుంబాలు ఉపాధి కోసం వలసల బాట పట్టాయి. అప్పటి తెరాస ప్రభుత్వం హామీ ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ల పంపిణీ కార్యక్రమం అంతంత మాత్రంగానే జరిగింది. అంతేకాకుండా మహానగరంలో లక్షలాది మంది నిరుపేదలు ఎప్పుడెప్పుడా అని ఆశగా ఎదురుచూస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇక వారికి రావడం అనేది ఓ కల. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసి బాధితులకు ఉన్న కొద్దిపాటి ఇళ్లను పంపిణీ చేయడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో నగరంలోని నిరుపేదలకు మొదటి బాధ్యతగా నీడను కలిపించే ఆలోచన చేయకపోవడం బహిర్గతం. కొత్తగా మూసి ప్రక్షాళన తెరపైకి తేవడం పై ప్రభుత్వం నిరుపేదల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయం నిర్మాణం కోసం ఆరు వందల కోట్లకు పైగా అనవసర ఖర్చు చేసి పేదరికాన్ని పెంచి పెద్ద చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించడం అందరికీ తెలిసిందే. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు ప్రియాంక గాంధీ ప్రచారంలో నిమగ్నమై ఉండటం ఇదే సమయంలో పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ కౌన్సిల్ ఒకే చోట ఏర్పాటు చేయడం అందుకోసం యాభై కోట్ల రూపాయలు వెచ్చించి రోజుల వ్యవధిలో పనులు ప్రారంభం కావడం అందుకు మంత్రుల భుజంపై తుపాకీ పెట్టడం విశేషం. దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న మంత్రులు సంపన్న నగరాలని సందర్శించి అక్కడి అభివృద్ధికి పునాదుల గురించి ప్రస్తావించడం మానేసి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి పెరుగుతున్న అసహనం ఆగ్రహ జ్వాలలను చాలరసింది పోయి ఎప్పుడో చర్యలు తీసుకోవాల్సిన ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి వంటి అంశాల పై ఇప్పుడు మాట్లాడుతూ తెరాస నేతల అరెస్ట్ గురించి మాత్రమే ప్రస్తావించడం దానిని గొప్ప విషయంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా ప్రచారం చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలియదంటారా.
ప్రజల జీవనంలో మార్పులు రావాలంటే ముందుగా పేదరికం నిర్మూలనకు ప్రభుత్వాలు పాటుపడాల్సిన పనులను కాంగ్రెస్ పక్కన పడేసి సంపన్న నగరాలను కార్పొరేట్ సామ్రాజ్యల మూసి ప్రాజెక్ట్ కాంట్రాక్టులను వెలుగులో తేవడం వల్ల ఎవరికీ ఉపయోగం ఉందంటారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల పై చర్యలు తీసుకోవడంలో డైలీ సీరియల్ ఎపిసోడ్ మాదిరిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరు ప్రతీకార చేర్యా తప్పు చర్యలు ముమ్మాటికీ కాదంటున్నారు ప్రజలు.

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రాముఖ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య లాగే తాను పర్యావరణ వేత్తగా తన కెరియర్ ను ప్రారంభించానని, ప్రకృతి దైవంతో సమానమనే భావన మన అందరిలో ఉండాలని, ధర్మో రక్షితః రక్షితః నినాదం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని, కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల్లో మెడిసినల్ మొక్కలు పెంచుతున్నారని, ఖమ్మం జిల్లాలోను ఇది అమలు చేయాలని గవర్నర్ సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలని, చెట్లు మన జీవనానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో అవకాశం ఉందని, సార్ నాథ్ లాగా బౌద్ధ స్థూపం అభివృద్ధి కావాలని, అనేక మంది పర్యాటకులు జిల్లాకు రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ టూర్ చాలా బాగున్నాయని, క్షేత్రస్థాయి పర్యటనలతో పిల్లలు పాఠ్య పుస్తకాల కంటే మెరుగ్గా నేర్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించాలని గవర్నర్ సూచించారు. డబ్బుతో మాత్రమే అభివృద్ధి సాధ్యం కాదని, సమయం, మంచి విజన్, చిత్తశుద్ధి అవసరమని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక పురావస్తు శాఖ ప్రదేశాలు, దేవాలయాలు, స్టెప్ వెల్స్ ఉన్నాయని అన్నారు. ప్రకృతి నుండి వచ్చే భారీ వర్షాలు, విపత్తులను మనం ఎవరం ఆపలేమని, విపత్తుల సమయంలో ప్రాణ నష్టం తక్కువగా జరిగే విధంగా, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు చేపట్టిన పునరావాస చర్యలు, ప్రజలకు పరిహారం సకాలంలో అందజేసి ఆదుకున్న విధానం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు. వరదలు వంటి విపత్తు సమయాలలో ప్రజలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కోల్పోతారని, వాటిని ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రత్యేకంగా క్యాంప్ లు నిర్వహించడం పట్ల కలెక్టర్ ను గవర్నర్ అభినందించారు. ఖమ్మం జిల్లాను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకొచ్చే లక్ష్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు భాగస్వాములు కావాలని అన్నారు. విద్య, వైద్య రంగాలలో జిల్లా మెరుగైన స్థానంలో ఉందని అన్నారు. జిల్లాలో మరోసారి పర్యటించినప్పుడు ప్రముఖులతో పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తానని గవర్నర్ తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదం చూసి చలించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు సర్ణయుగంగా మారిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే విద్యుత్ కోతలు మొదలయ్యాయని చెప్పారు. విద్యుత్ కోతలకు తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీలు పెంచే ప్రయత్నం చేయడం దారుణంగా పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు పెంచితే సిరిసిల్ల చేనేత కళాకారులు కూడా ఇబ్బందులు పడతారని వివరించారు.

# బాంబులు పేలేందుకు మహూర్తం ఫిక్స్!

మొదటిపేజీ తరువాయి..

భరతం పట్టేందుకు ఫోన్ ట్యాపింగ్, ధరణి, భూ అక్రమాలపైనే ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మూడు అంశాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించి పూర్తి ఆధారాలను ప్రభుత్వం సేకరించినట్లు తెలిసింది. కుంభకోణాలు, ఆస్తుల రికవరీతో పాటు అరెస్టులను చట్టం చూసుకుంటుందని మంత్రి చెప్పారు. తాజా పరిస్థితి చూస్తుంటే చట్ట ప్రకారమే చర్యలు ఉంటాయని తెలుస్తోంది. మూడు అంశాల్లో ఎవరి పాత్ర ఎంత? అనే లెక్కలు కూడా తీశారని సమాచారం.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త





## పురుగు మందుల దుకాణాలను అంతర్గత తనిఖీ చేసిన అధికారి బృందం




పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 25.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలంలోని పురుగు మందుల దుకాణాలను అంతర్గత తనిఖీ బృందం అధికారులు కే.బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు దర్శి,మరియు పెద్ద దోర్నాల మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పురుగు మందుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. దుకాణాల రిజిస్టర్, బిల్ బుక్కు, ధరల పట్టికలను, క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమతి ఉన్న కంపెనీ పురుగుమందుల నే రైతుల కు విక్రయిం చాలన్నారు. తప్పనిసరిగా రైతులకు బిల్లులు ఇవ్వాలని, అనుమతి లేని పురుగు మందులను రైతులకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, దుకాణదారులకు హెచ్చరించారు. మరియు ఎప్పటికప్పుడు రిజిస్టర్ రాయాలని దుకాణాల యజమానులకు తెలియజేశారు.

## పల్లె పండుగలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిది

జీలుగుమిల్లి మండలం టి గంగన్నగూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్ డి ఈ సీతయ్య గారు గ్రామ సర్పంచ్ నూతన సీసీ రోడ్ల కార్యక్రమంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.పంచాయతీలో ఉన్న పలు సమస్యలపై గ్రామస్తులతో తీర్మానించడం జరిగింది.దిబ్బగూడెంలో గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఎన్నడూ లేని విధంగా జీలుగుమిల్లి మండలానికి ఆరు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామస్తుల నుండి పలు సమస్యలు వినతులను స్వీకరించారు. మండల అధ్యక్షులు పసుపులేటి రాము,మండల కార్యదర్శి కొమరం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 10 లక్షల రూపాయలతో కటకానపల్లె గ్రామంలో సిసి రోడ్డుకు భూమి పూజ



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 25.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కాటకానపల్లె గ్రామంలో 10లక్షల రూపాయలతో సి.సి. రోడ్డుకు మండల టిడిపి నాయకులు షేక్.మంజు, గుమ్మ. సువర్ణ రాజు, నారాయణ, సత్యనారాయణ,వెంకటేశ్వర్లు శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు షేక్. మంజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి సీ.సీ. రోడ్లు నిర్మించాలన్న ఉద్దేశ్యంతో, ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు,అభివృద్ధి చేసే బాటలో నిధులను కేటాయించారు అన్నారు. సి.సి. రోడ్లకు శంకుస్థాపన చేసి న వెంటనే రోడ్డు పనులు మొదలు పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో కటకనపల్లె గ్రామ ప్రజలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గిరిజన గూడెంలలో ఉచిత మెగా వైద్య శిబిరం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త, అక్టోబర్ 25.

పెద్ద దోర్నాల మండలం నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు గిరిజన గూడెంలలో అటవీశాఖ ఆధ్వర్యంలో నల్ల గుంట్ల గూడెం, పోతన గూడెం, అయ్యన్న కుంట, కొర్రపోలు, పెద్ద మంతనాల గూడెములకు చెందిన గిరిజనులకు నల్లగుంట్ల గూడెం నందు ఉచిత మెగా వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి డాక్టర్ శంకర్ రెడ్డి మెడికల్ ఆఫీసర్, జనరల్ విభాగం, డాక్టర్ కవిత ఇ. ఎన్. టి.భాగం, డాక్టర్ లావణ్య గైనకాలజిస్ట్ విభాగం , గౌస్ మోహిద్దిన్ సి.హెచ్.ఓ. కొరపోలు, వైద్య శిబిరానికి 100 మంది పైగా చెంచుగూడెంల నుండి విచ్చేసిన చెంచు గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన చెంచుగిరిజనులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఏ.వేణు, సబ్ డి. ఎఫ్. ఓ.దోర్నాల, ఏ.ప్రసన్న జ్యోతి, ఎఫ్.ఆర్. ఓ. కొర్రపోలు, ఎస్.కె. అన్వర్ భాష., ఎఫ్.. ఎస్. ఓ. ఫారెస్ట్ బీట్ అధికారులు,మరియు డి.ఎన్.ఎమ్, ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది,చెంచు గిరిజనులుతదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ నిర్లక్ష్యంతో ఎర్రగొండపాలెంలో యద్ధేచ్ఛగా ఆక్రమణలు..?

డ్వాక్రా మహిళా మార్టు స్థలాన్నే ఏకంగా కబ్జా..?
అడవులలో నివాశించే గిరిపుత్రుల పేర్లతో
వైసీపీలో కొందరు నేతలు వీధినాటకాలు..?
ఈ నకిలీ గిరిపుత్రుడ్ని ఉద్యోగం నుండి వెంటనే
తొలిగించాలి : ప్రభాకర్ రెడ్డి
ఎర్రగొండపాలెంలో సర్కారు స్థలాలు కబ్జా..?
కోట్ల రూపాయల విలువైన భూములకు ఎసరు..!
గ్రంథాలయం,కమ్యూనిటీ హాల్‌ల కోసం వదిలేసిన
స్థలాల కబ్జా..?
పట్టణంలో నిర్భయంగా ఆక్రమణల దందా..?
పట్టించుకోని గ్రామపంచాయితీ,రెవెన్యూ,ప్రజా
పరిషత్తు అధికారులు..?




బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త ఎర్రగొండపాలెంలో ఇష్టారాజ్యంగా సర్కారు భూముల కబ్జాలు పతాకస్థాయికి చేరుకుంటున్నాయి.ముఖ్యంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కొంతమంది బడానేతలు,వారి అనుచరులు వరుసపెట్టి కబ్జాలకు పాల్పడుతున్నప్పటికీ వారిని పట్టించుకునే వారే కరువయ్యారంటున్నారు.వివరాల్లోకెళ్తే ఒక ప్రభుత్వ గిరిజన ఉద్యోగి ఏకంగా గత ప్రభుత్వం మంజూరు చేసిన స్వయం సహాయక మహిళ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే మహిళ మాల్స్ భవనం నిర్మాణానికి ఏర్పాటుచేసిన స్థలాన్ని యదేచ్ఛగా కబ్జా చేసిన సదరు గిరిజన ఉద్యోగిని తక్షణమే ప్రభుత్వ విధుల నుండి శాశ్వతముగా తొలగించాలంటూ జిల్లా కలెక్టర్ కు త్వరలోనే వినతి పత్రం అందించనున్నట్లుగా సామాజిక కార్యకర్త జి.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం పట్టణ నడిబొడ్డున పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన ఖాళీస్థలాలను కబ్జా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అధికార పార్టీ నేతల అం డదండలతోనే ఇలా కబ్జాల దందా యథేచ్ఛగా సాగుతోం దన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు.. ఇప్పటికైనా సదరు యంత్రాంగం స్పందించి ఎర్రగొండపాలెంలో గల గ్రంథాలయ



స్థలం, మహిళా మార్ట్ స్థలం ,గ్రామపంచాయతీ స్థిర,చర స్థలాలను, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంకు సంబంధించిన స్థిర,చర స్థలాలను కబ్జా చేసినటువంటి వైకాపా నేతల కబంధ హస్తాలలో చిక్కుకపోయిన ప్రభుత్వ కోట్లాది రూపా యల విలువైన స్థలాలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాల్సిందిగా కోరుతూ, ఈ ఆక్రమణల ఉదాంతాల పై ఇప్పటికే సదరు వ్యక్తులు అనేకమార్లు వినతిపత్రాల అందించినప్పటికీ స్థానిక తహసిల్దార్ విధి నిర్లక్ష్య లోపం వల్లనే అక్రమదారులు రెచ్చిపోతున్నారంటూ జి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు.

## కార్మిక సంఘాల సహకారం అవసరం: సీఎండీ బలరామ్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
ఉత్పత్తి, రక్షణతో పాటు సింగరేణి విస్తరణకు కార్మిక సంఘాల సహకారం అవసరం అని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం సాయంత్రం జరిగిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక నాయకుల నాలుగు రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో బలరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగులు పూర్తి పనిగంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడడంలో కార్మిక సంఘాలు కూడా తోడ్పాటు అందించాలన్నారు. ఈ ఏడాదికి నిర్దేశిత 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి కార్మికులను మరింత చైతన్య పరచాలని సూచించారు. ఉత్పాదకత పెరిగితేనే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో సింగరేణి సంస్థ వంద మిలియన్ టన్నుల లక్ష్యంతో ముందుకు సాగుతుందని, అలాగే వ్యాపార విస్తరణలో భాగంగా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతుందని అన్నారు. సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలకు కార్మిక సంఘాలు సంపూర్ణ సహకారం అందించాల్సి ఉంటుందన్నారు. సింగరేణికి ఆర్థిక పరిపుష్టి కలిగించడం కోసమే వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచిన పక్షంలో కోల్ ఇండియా తరహాలో ఆధునిక టెక్నాలజీ, ఉత్పాదకత పెంపుదల వంటి అంశాలపై పరిశీలన జరపడానికి కార్మిక సంఘాల నాయకులను విదేశీ పర్యటనకు పంపించే విషయమై ఆలోచన చేస్తామని చెప్పారు. మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ శిబిరం కార్మిక నాయకుల నాయకత్వ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడు తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ మరియు పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజకుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల సలహా సంఘం చైర్మన్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ ప్రసాద్ ప్రసంగించారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వరరావు



స్వాగతం పలకగా కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం. సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ పర్సనల్ కవితా నాయుడు ఏజీఎం లక్ష్మీనారాయణ డీజీఎంలు అజయ్ కుమార్ రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సింగరేణి మానవ వనరుల అభివృద్ధి విభాగం, పారిశ్రామిక సంబంధాల విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అందరికీ సీఎండీ ఎన్. బలరామ్ సర్టిఫికెట్ లను అందజేశారు.

## విద్యార్థిని విద్యార్థులకు మంచి భోజనం సదుపాయం ఏర్పాటు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 25.

సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి ఆధ్వర్యంలో 100 మంది పేదవిద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు, టూత్ బ్రష్ లు , వాటర్ బాటిల్స్ శుక్రవారం పంపించేశారు.
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు, తిమ్మాపురం గ్రామాలలోనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ అధ్యక్షతన సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి తన సొంత నిధులు40 వేల రూపాయలు ఖర్చు చేసి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు100 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు,స్టీల్ ప్లేట్లు, టూత్ బ్రష్ లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ సేఫ్టీ డైవర్స్ ఇండియన్ అధ్యక్షులు షేక్షావలి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు తమ వంతు, తమ సొంత నిధు లు40 వేల రూపాయలు ఖర్చు చేసి దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు, టూత్ బ్రష్లు, సహాయ సహకారాలు అం



దించటము హర్ష నియమ మన్నారు(.కృతజ్ఞతలు) తెలిపారు. ఆ గ్రామాల ప్రజ లందరూ కూడా తమ సహాయ సహకారాలు అందిస్తే విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా అత్యున్నత శిఖరాలను అదిరోహించడానికి దోహదపడతాయన్నారు.సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి మాట్లాడుతూ నా వంతుపేద ప్రజలకు,పేద విద్యార్థుల విద్యార్థులకు సహాయ సహకారం అందించడము నాముఖ్య



ఉద్దేశమన్నారు.విద్యార్థిని విద్యార్థులకు మంచి భోజనం సదుపాయంఏర్పాటు చేశానన్నారు.
ఈ కార్యక్రమంలోఎం.ఈ.ఓ.బి. మస్తాన్ నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు కె. నాతానియల్,రెహనా బేగం, రాములు నాయక్, సేఫ్టీ డైవర్స్ యూనియన్ సభ్యులు భాష, దాసు, సర్దార్ ,విజయ్,ఇబ్రహీం,నారాయణ,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే టిడిపి ధ్యేయం



ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (25 అక్టోబరు )

ఎమ్మిగనూరు పట్టణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గం శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు అందులో భాగంగా కే.టీ వెంకటేష్ టిడిపి కర్నూలు పార్లమెంట్ కురువసాధికారి కమిటీ మెంబర్ ఎమ్మిగనూరు మండలం కే.తిమ్మా పురం గ్రామంలో రెవెన్యూ అధికారులు నిర్వహించి సర్వే లో జరిగిన లోటుపాటులను సరి చేసే రెవెన్యూ సదస్సులను ఉద్దేశించి



మాట్లాద్వె గత ప్రభుత్వంలో రైతులకు అవసరం ఉన్నా లేకున్నా వారి భూములను బలవంతంగా సాటిలైట్ ద్వారా (ఉపగ్రహ ఛానల్) భూములు కొలవడం వల్ల భూముల కొలతలు వ్యత్యాసం రావడం జరిగింది దీనివల్ల రైతాంగముకు భారీగా ఆస్తి నష్టం జరిగి పల్లె గ్రామాలలో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటూ ఒకరినొకరు భౌతిక దాడులు చేసుకుంటూ పల్లె గ్రామాలు పూర్తిగా అశాంతి నెలకొన్నాయని రైతుల మధ్య ఉన్న భూ సమస్యలు మండల మేజిస్ట్రేట్ ఎమ్మార్వో గారు, సున్నితంగా పరిష్కరించాలని ఇరువురి రిజిస్టర్ డాక్యుమెంట్లు పరిశీలించి వారి సమస్యను ఎక్కువ రోజులు కాకుండా తక్కువ సమయంలో పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది.

## ఆగిన ఆదర్శమూర్తి శ్వాస..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
ఆదర్శమూర్తి గిరిజనుల గుండెకాయ లాంటి గుస్సాడీ గురువు, నాట్య ప్రదర్శనలో అపార నైపుణ్యం కలిగిన కనకరాజు 79 శుక్రవారం రాత్రి అనారోగ్యంతో కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామంలో మృతి చెందారు. 59 ఏళ్ళుగా గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శిస్తూ, యువతకు శిక్షణ ఇస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన కనకరాజుకు 2021లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అందుకున్నారు. గిరిజనుల ఆదర్శమూర్తి కనకరాజు మృతితో గొండ్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. శనివారం మధ్యాహ్నం మర్లవాయి గ్రామంలో ఆదివాసీల సంప్రదాయానుసారంగా అంత్య క్రియలు నిర్వహించనున్నట్లు కనకరాజు కూతురు కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ తెలిపారు.

# పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు






దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో కార్తీక మాసం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. పంచారామ క్షేత్రాలైన అమరావతి( అమరలింగేశ్వర స్వామి), భీమవరం(సోమేశ్వర స్వామి), పాలకొల్లు( క్షీర లింగేశ్వర స్వామి), ద్రాక్షారామం( భీమేశ్వర స్వామి), సామర్లకోట (భీమలింగేశ్వర స్వామి) క్షేత్రాలకు నవంబర్ నెల 3,10,17,24 తేదీల్లో(ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు) దేవరకొండ బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. ఒకే రోజు పంచారామ క్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా నవంబర్ నెల 15 వ తేది కార్తీక పౌర్ణమి సందర్భంగా 14వ తేది రాత్రి 8గంటలకు కూడా ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. మరియు కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 13న తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు. పంచారామాలకు డీలక్స్ బస్సు చార్జీలు: పెద్దలకు రూ.2000, పిల్లలకు రూ.1200 ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు, బుకింగ్ కోసం సెల్: 7382833031,7382833070 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. డిపో పరిధిలోని భక్తులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేవరకొండ మోడల్ స్కూల్లో బాలికల హాస్టల్ నందు వంట మనిషి పోస్టుకు దరఖాస్తు

**సహాయ వంట మనిషి పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం**

**దరఖాస్తు చివరి తేదీ 26 నుండి 30 వరకు**

**దేవరకొండ ఎంఈఓ ఏం మాత్ర నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండల పరిధిలోనీ తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ నందు ఒక సహాయ వంట మనిషి పోస్ట్ కి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తు చేసుకొనుటకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

అర్హతలు:

ఏడవ తరగతి చదివి ఉండాలి.

దేవరకొండ మండలం స్థానికులై ఉండాలి, నివాస ధ్రువీకరణ పత్రం ఉండాలి,

వంట మనిషిగా హాస్టల్ లో పనిచేసిన రెండు సం.అనుభవము కలిగిన సర్టిఫికెట్ ఉండాలి అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ: 26.10.2024 నుంచి 30.10.2024 వరకు దరఖాస్తు చేసుకోవలేనని ప్రకటన జారిచేస్తున్నాము.

దరఖాస్తులు స్థానిక యం.అర్.సి.దేవరకొండ నందు సమర్పించవలెను.అదనపు వివరాలకై సంప్రదించాల్సిన నంబర్ : 9849105781.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణలో సూర్యాపేట ఉత్తమం





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

పురపాలక సంఘము సూర్యాపేట పట్టణంలో సాలిడ్ వెస్ట్ మెంట్ నిర్వహణలో భాగంగా అవలంబిస్తున్న నూతన పారిశుద్ధ్య విధానాన్ని పురపాలక పరిపాలన శాఖా సంచాలకులు ,తెలంగాణ రాష్టం వారి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణాన్ని శు క్రవారంరోజున ఖమ్మం జిల్లా మధిర ,వైరా,సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్ నగర్, నేరేడు చర్ల, తిరుమల గిరి మున్సిపల్ కమిషనర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్లు, సందర్శించి అభినందించారు ఈసందర్భంగా పట్టణం లోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మురికి నీటిని ట్రీట్ మెంట్ చేసే విధానాన్ని అధ్యయనం చేశారు.. అక్కడ వున్న ఇంజనీర్లను ట్రీట్ మెంట్ చేసే విధానాన్నిఅడిగితెలుసుకున్నారు. మరియు బాలెంల డంపింగ్ యార్డ్ ను సందర్శించి డంపింగ్ యార్డ్ లో నిర్వహిస్తున్న సెమి ఆటో మీటర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి మిక్సుడ్ వేస్ట్ చెత్తను సెగ్రి గ్రేషన్ చేయు విధానాన్ని వేరు చేసిన తర్వాత చెత్తను స్టోరేజ్ చేయు విధానాన్ని పరిశీలించారు. అనంతరం జమున నగర్ డంపింగ్ యార్డ్ లో తడి - పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని మరియు వాన పాములు ఉత్పత్తి అయ్యే విధాన్నాన్ని అధ్యయనం చేశారు. మరియు ప్లాస్టిక్ వేస్ట్ క్యారీ బ్యాగులను శు ద్ధి చేసి గ్రైన్డింగ్ చెసి ప్లాస్టిక్ షడ్డర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ను ముడి పదార్థంగా చేసి తయారు చేస్తున్న టైల్స్, ఇటుకలు తయారి విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ ముడిపదార్థాన్ని పైపుల తయారీకి అమ్మడం జరుగుతున్నదని వాటి ద్వారా మున్సిపాల్టీకి ఆదాయం సమకూరుతుందని మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ కమీషనర్ బి. శ్రీనివాసుతెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా కమీషనర్ చింతావేణు, మధిర కమీషనర్ సంపత్, కోదాడ కమీషనర్ రమాదేవి, హుజూర్ నగర్ కమీషనర్ యాకుబ్ పాషా,తిరుమల గిరి కమీషనర్ బుచ్చిబాబు, నేరేడు చర్ల కమీషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ డీ. ఇ.సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఇంఛార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ బూరసతీష్, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లు ఎండి.గౌసుద్దీన్, ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్, ఇండ్ల మనోజ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి వ్యాఖ్యానాలను ఖండించిన మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నీలగిరి వార్త /అక్టోబర్ 25నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

స్థానిక బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం మిర్యాలగూడ నందు నిర్వహించిన మీడియా విలేకరుల సమావేశములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ వ్యాఖ్యానాలను బీ ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.. నిన్న నల్లగొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రధాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసన సభ్యులు అయిన గుంటకండ్ల జగదీష్ రెడ్డి పై మరియు ఇతర బీ ఆర్ ఎస్ మాజీ శాసన సభ్యుల పై అనుచిత వ్యాఖ్యానాలు చేయడ0 వెనకాల కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి హస్తం ఉన్నదని, ఇటువంటి ఆడంగి రాజకీయాలు చేయడం ద్వారా కోమటిరెడ్డి వెంకట రెడ్డి నీచ రాజకీయాలకు ఒడిగట్టడం సబబు కాదని విమ ర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ఎత్తిపోతల పథకాలు తీసుకొచ్చి సాగు నీరు అందించడమే కాకుండా ఫ్లోరైడ్ మహమ్మరిని పూర్తిగా పారదోళడానికి తెలం గాణ ప్రదమ ముఖ్యమంత్రి మరియు నల్లగొండ జిల్లా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విస్మరించారనిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉద్దేశపూర్వ కంగానే ప్రజల దృష్టిని మరలించడానికి తమ నాయకుల ద్వారా ప్రతిపక్ష పార్టీల నాయకులపై అసందర్భ అనుచిత వ్యాఖ్యానాలు చేయించి కాలం గడపాలని చూడడం విడ్డూరం. మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ లో చేసిన అభివృద్ధికి పోటీపడి ప్రజల మెప్పు పొందాల్సిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు చిల్లర రాజకీయాల ద్వారా పబ్బం గడుపుకో వాలని చూస్తున్నారని వారి ఇటువంటి చర్యలను బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోడాని ప్రజాక్షేత్రంలో పాలక పార్టీ యొక్క దిగజారుడు రాజకీయాలను ఎండగడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.




ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగోతు హాతీరాం నాయక్, మాజీ ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, ధీరావత్ రవి నాయక్ నాయకులు ధనావత్ ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, సాధినేని శ్రీనివాస రావు, మాలావత్ రవీందర్ నాయక్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ధీరావత్ పాచ్చు నాయక్, మాలావత్ బాలశంకర్ నాయక్, వా0కుడోతు రవీందర్ నాయక్, దస్రు నాయక్, రమావత్ వినోద నాయక్, వా0కుడోతు రమేష్ నాయక్, రవి నాయక్, షేక్ ఫయాజ్, పున్నా నాయక్, రమేష్ నాయక్, ఏడుకొండలు, జెట్టి లింగయ్య, తలకొప్పుల సైదులు, చెన్నబోయిన వీరయ్య, కే. సైదులు మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చింతలపాలెంలో డిఎంహెచ్ఓ పర్యటన

**డయేరియా భాధితులను పరామర్శించిన డిఎంహెచ్ఓ**

**వ్యాధి తీవ్రతపై వైద్యులతో కలిసి సమీక్ష జరిపిన డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం**

**గ్రామంలో హెల్త్ క్యాంప్ కొనసాగించాలని ఆదేశాలు**



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని మల్లారెడ్డి గూడెం గ్రామంలో జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ కోటాచలం గ్రామంలో ఆకస్మిక పర్యవేక్షణ నిర్వహిం చారు. ఈ గ్రామంలో ఇంతవరకు తగ్గని నీళ్ల విరోచనాలతో బాధపడుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని చికిత్స పొందుతున్న అటువంటి వారిని పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంపిణీ చేస్తున్నటువంటి మందుల గురిం చి అడిగి వివరాలను తెలుసుకున్నారు. అక్కడ ఉన్న త్రాగు నీటి నీటి వసతి సరఫరాను సమీక్షించి రెవెన్యూ డిపార్ట్మెంట్ వారితో సమావేశం జరిపి గుడిమల్కాపూర్ గ్రామము నందలి నీటిని చింతలపాలెం. మల్లారెడ్డిగూడెం వారికి మంచి నీటిని అందించుట గాను సమీక్ష నిర్వహించారు. పరిసరాల పరిశు భ్రత గురించి నీళ్ల విరోచనాలు కలగడానికి కారణాలు తగ్గక పోవడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో చర్చించడం గ్రామంలోని నీళ్ల విరోచనాలతో బాధపడుతున్న వారి రక్తపూతలు, స్టూల్ శాంపిల్స్ సేకరించి ఉన్నత స్థాయిలోని లేబోరేటరీలకు పంపించారు. కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న టువంటి మెడికల్ క్యాంపులో నిర్వహిస్తున్న మందులను గురించి అడిగి తెలుసుకున్నారు. మరణించిన వారి వివ రాలు కారణాలుస్థితిగతులను తెలుసుకున్నారు. పూర్తిగా నీళ్ల విరోచనాలు అదుపులోనికి వచ్చేవరకు మెడికల్ క్యాంపు నిర్వ హించేలా వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఇంటింటి సర్వే నిర్వహించి ఆశా కార్యకర్తలు కాచి చల్లర్చి వడబోసిన నీటిని మాత్రమే త్రాగలని ప్రజలకి సమాచారం అందిస్తు న్నారని తెలిపారు. నీళ్ల విరోచనాలు మొదటి దశలో ఉన్న వారిని గుర్తించి ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపు వద్ద వారికి చికిత్స అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. మల్లారెడ్డిగూడెంలో కూడా పర్యటించి చికిత్స పొందుతున్న వారితో ముచ్చటించి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేకంగా నిర్వహి స్తున్న మెడికల్ క్యాంపులలో తనిఖీ నిర్వహించి తగు సలహాలు సూచనలు వైద్య సిబ్బందికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంజన్, కోదాడ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన నిర్మాణం చేస్తున్నరైస్ మిల్లు నిర్మాణం వెంటనే నిలిపివేయాలి

**ఆర్టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి**

నీలగిరి వార్త/ అక్టోబర్ 25 నల్గొండ జిల్లా ప్రతినిధి:శంకర్



వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్నా రైస్ మిల్లు అనుమతులు గ్రామ పంచాయతీ కార్యదర్శి నిలిపి వేయాలి, ఇప్పుడు ఉన్న మిల్లుల నుండి వచ్చే దుమ్ము ధూళి పొగ వల్ల శెట్టిపాలెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, దుమ్ము ధూళి బూడిద తో వాతావరణం కాలుష్యం అయితుంది, మిల్లుల నుండి వచ్చే వ్యర్థలు పంట కాల్వ లలో కలిసి పంటలు సరిగా పండడం లేదు, వాగులో ఆ వ్యర్థలు కలిసిన నీళ్లు మూగ జీవాలు తాగి చాలా పశువులు గోర్లు మేకలు చనిపోతున్నాయి అనారోగ్య బారిన పడుతున్నాయి, మిల్లుల నుండి వచ్చే పొగ పీల్చుకొవడం వల్ల శ్వాస కోశా వ్యాధులు వస్తు న్నాయి, రోడ్డు మీద పోయే వాహనదరుల కన్లలో బూడిద పడడం వల్ల చాలా ప్రమాదలు జరుగు తున్నాయి కావున ఆ మిల్లు ఎవరు అనుమతులు ఇచ్చిన పెద్ద ఎత్తున నిరసన చేయడం జరుగుతుంది, జిల్లా కలెక్టర్ గారు మీరు కూడా వెంటనే స్పందించి అనుమతులు నిలిపి వేయగలరు అని కోరుకుంటున్నాను,

# సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 లోగోను ఆవిష్కరించిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

దేవరకొండ నీలగిరి వార్త



సమాచార హక్కు చట్టం ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడంలో దోహదపడుతుంది అని అచ్చం పేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు.శుక్రవారం నాడు అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ సమా చార హక్కు చట్టం రక్షణ సమితి -2005 లోగోను రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఉప అధ్యక్షులుఎమ్. లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పనిలో పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అని ఆయన అన్నారు.అవినీతిని అరికట్టడం ప్రజాస్వామ్యం నిజ మైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా చేయడం అని పాలనా సాధనాలపై అవసరమైన నిఘా ఉంచడానికి పాలిం చిన వారికి ప్రభుత్వం మరింత జవాబుదారీగా ఉండేలా మె రుగ్గా అమర్చబడి ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడా నికి ఈ చట్టం ఒక పెద్ద అడుగు అని పౌరులకు సమాచార ప్రాప్తిని పొందేందుకు చట్టంలోని నిబంధనలకు అనుగు ణంగా పని చెయ్యాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్ కార్యనిర్వాహకులు ఏ.ప్రకాష్ సుకుమార్ ఖాజా మైనోద్దీన్ కే గోపి పాల్గొన్నారు.

# ఆన్లైన్ యాప్‌లో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా నష్టపోవద్దు

**అప్పులు తెచ్చి ఆర్థిక సమస్యల్లో కోరుకుపోవద్దు**

**ఆన్లైన్ మోసాలపై మండల ప్రజలు తగిన జాగ్రత్త వహించాలి,ఎస్సై ప్రవీణ్ కుమార్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 25




మునగాల:సామాజిక మాధ్యమాల వేదికగా విపరీతంగా పుట్టుకొస్తున్న ఆన్ లైన్ యాప్‌లో ఆర్థికంగా పెట్టుబడులు పెడితే తిరిగి రెట్టింపు నగదు వస్తుందని అపోహలని మండల ప్రజలు ఎవరు నమ్మి మోసపోవద్దని మునగాల ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, మండలంలో ఈ మధ్యకాలంలో ఆర్జిఏ యాప్ పేరుతో ప్రజలు పెద్ద ఎత్తున సమూహంగా ఒకరి నుండి మరొకరు అత్యాశకు పోయి వేల రూపాయలు అప్పులు తీసుకువచ్చి ఆర్థికంగా పెట్టుబడులు పెట్టారని తీరా చూస్తే రెండు రోజుల క్రితం ఆర్జిఏ యాప్ సంస్థ ఎత్తివేయడంతో మండల ప్రజలు గగ్గులు పెడుతున్న పరిస్థితి మన కళ్ళ ముందు కనిపిస్తుందని,కావున నేటి ప్రస్తుత పరిస్థితుల శాస్త్ర సాంకేతిక వరిజ్ఞానాన్నితమవ్యక్తిగత అవసరాలకు ఉపయోగిం చుకునే అనేక సోషల్ మీడియా యాప్‌లు నడుపుతున్న సంస్థలు ప్రజల్ని మోసం చేసేం దుకు రకరకాల పద్ధతుల్లో ప్రయత్ని స్తుంటారని, మండల ప్రజలు తగిన జాగ్రత్త చర్యలతో అత్యాశకు పోయి సోషల్ మీడియా వేదికగా వచ్చే ఆన్లైన్ యాప్ ల నందు,ఎలాంటి పెట్టుబడులు పెట్టడం గాని లేదా ఇతర ఆర్థిక లావాదేవీలు కొనసాగించడం కానీ చేయవద్దని వారన్నారు, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఇలాంటి యాపుల్లో చేరాలని ప్రచారం చేసిన ఒత్తిడి తెచ్చిన వారి వివరాలని స్థానిక పోలీసులకు అందించాలని , అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కుంటామని వారన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బుని ఇలాంటి ఆన్లైన్ యాప్ లో పెట్టుబడి పెట్టి సంస్థలు బోర్డులు తిప్పేసిన తర్వాత తీవ్రంగా నష్టపోయి ప్రజలు ఆర్థిక సమస్యల్లో కోరుకపోవద్దని, బి ప్రవీణ్ కుమార్ సూచించారు.

# ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 26

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది సన్నాలకు 500 రూపాయల బోనసును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచిం చారు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించు వారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి లేని యెడల చర్యలు తప్పవు అని హెచ్చరించారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఏపిఎం మైసయ్య సిసి రమేష్ బుర్ర సంధ్య బుక్ కీపర్ కోడి యాకమ్మ కోడి శ్రీశైలం గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్ల మధు మద్దిరాల మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు జిల్లా కార్యదర్శి పచ్చిపాల వెంకన్న వల్లపు రమేష్ యాదవ్ మట్టి పెల్లి లింగయ్య జక్కి కోటేష్ బత్తుల ఏసోబు పాల్గొన్నారు.



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్ .

ఘనంగాగోమాతపూజ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం లో బాగం గా శు క్రవారం ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది, అ నంతరం దేవాలయంలో అత్యంత వైభవంగా భజన కార్యక్రమం నిర్వహిం చారు. గోపూజకు సహకరించిన భక్తులు.పాశం లక్ష్మిరెడ్డి ధర్మపత్ని సరిత దంపతులు, మరియు సత్యవతి, ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు. గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని గోపాలం, గడ్డం సత్యనారాయణ, గంగాధర్, లచ్చిరెడ్డి, వీరస్వామి, వెంకటేశ్వర్లు, సాక్కుబయమ్మ, అనసూర్యమ్మ, లక్ష్మి, భారతమ్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు,

# తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నూతన చైర్మన్ బాలకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బహుజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు కత్తి వీరన్న



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 25

మునగాల:తెలంగాణరాష్ట్రఉన్నత విద్యామండలి చైర్మన్గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన గౌరవ ప్రొఫెసర్ వి బాలకృష్ణారెడ్డి,ని ఉస్మానియాయూనివర్సిటీ జేఏసీ చైర్మన్ బహుజనవిద్యార్థిసంఘం రాష్ట్రఅధ్యక్షులు కత్తి వీరన్న, మర్యాదపూర్వకంగా,కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈకార్యక్రమంలో సామాజిక తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి నాగేష్, ఎస్సీ,ఎస్టీ,విద్యార్థిసంఘంరాష్ట్ర అధ్యక్షులు మంద స్వామిమాదిగ, తెలంగాణ సోషలిస్ట్ విద్యార్థి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లెపాక సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అహ్మద్గూడ డబుల్ బెడ్రూమ్ వాసులకి తీరనున్న మంచినీటి కష్టాలు



దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

2బిహెచ్‌కె అహ్మద్గూడా లబ్ధిదారులందరికీ మంచి నీటి కష్టాలు తీరనున్నాయి. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న మంజీరా కనెక్షన్ ఈ రోజు ఇవ్వడం జరిగింది. ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దమ్మాయిగూడా హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ సతీష్ అన్ని వాల్వు చెక్ చేసుకుంటూ సరిచేస్తూ సాయంత్రం వదలడం జరిగింది. ఈరోజు అన్ని బ్లాంక్ ఇన్చార్జిలు అందరూ కలిసి సమిష్టిగా కృషి చేయడం వల్ల మంజీరా వాటర్ రావడం జరిగింది మరియు చిన్న చిన్న ప్రాబ్లమ్స్ ఉన్నాయి అవన్నీ కూడా రెక్టిఫై అయిన తర్వాత ఫేస్ వన్ కు మరియు ఫేస్ టూ కి అన్ని బ్లాక్ లకు మంజీరా వాటర్ వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నాను అని అన్నారు. డబుల్ బెడ్రూమ్ బ్లాకుల అడ్మిన్లు అందరు మాట్లాడుతూ మాకు మంచి నీటి కష్టాలు తీరడానికి ప్రత్యేకంగా చొరవ తీసుకొని కృషి చేసిన దమ్మాయిగూడ రెండవ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ మరియు దమ్మయిగూడ హెచ్ఎండబ్లుఎస్ మేనేజర్ సతీష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైస్ మిల్లర్లు వడ్ల కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోం

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని కామారెడ్డి సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్లర్లు వడ్లు కొనుగోలు చేసే విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకోమని హెచ్చరించారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని రాత్రులు ఎండా వాన లెక్కచేయకుండా పాములు తేళ్లతో సహవాసం చేస్తూ ప్రజలకు అన్నం పెడుతున్న రైతుల కష్టాన్ని గుర్తించకుండా తరుగు పేరు తోటి తేమ పేరుతోటి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు ఇబ్బందుల గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే కామారెడ్డి జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లతో తో సమావేశం ఏర్పాటు చేశారని మరోపక్క ఈ ప్రభుత్వం జాలి పడితేనే వడ్లను కొనుగోలు చేస్తామని ఆలోచిస్తుందని దానిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వడ్ల కలం కు చేరుకున్న తర్వాత వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లాలో వాహనాల కొరత గోనెసంచుల కొరత లేకుండా చూడాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఏ రైతుకు ఇబ్బంది జరిగిన ప్రధానంగా వడ్లు వరి పండించిన రైతులకు ఇబ్బందులకు గురి చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని ఆయన మరో మారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత రాశీ వనంలో కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం ఎన్.సి.సి. విద్యార్థులచే గాడ్ ఆఫ్ హానర్ స్వీకరించారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్, ఫారెస్ట్రీ ల్యాబ్ లను పరిశీలించి, విద్యార్థులను సంబంధిత సబ్జెక్టు పై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న పనికి రాని స్క్రాప్ ను నిబంధనల మేరకు తొలగించాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గదిలో పలు అంశాలపై చర్చించారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, బోధన అంశాలపై ప్రిన్సిపాల్ కే.విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# ర్యాంకీ సంస్థ అరాచకాలు, వేధింపులను అరికట్టండి

## జీహెచ్ఎంసీ కమిషనర్‌కు విజ్ఞప్తి: చైర్మన్ గోపి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా బ్యూరో

జంటనగరాలలోని రోజు వారి చెత్త సేకరణ చేసే కార్మికులను, కార్మికుల పట్ల వ్యవహారిస్తున్న తీరు, వేదింపులు, అరాచకాల పాల్పడుతున్న ర్యాంకీ సంస్థపై తక్షణం తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ కార్మికుల యూనియన్ చైర్మన్ ఎత్తరి గోపి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు యూనియన్ నేతలతో పాటు చైర్మన్ ఎత్తరి గోపి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. గత కొంతకాలంగా ర్యాంకీ సంస్థ వారు స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ కార్మికులపై ఇష్టానుసారంగా వ్యవహారిస్తు కార్మికుల పొట్టకొడుతోందని అనేక విషయాలను గోపి వివరించారు. వారి ఆగడాలను అడ్డుకట్ట వేయాలి చెత్త సేకరణ కార్మికులను ఆదుకోవాలని గోపి తెలిపారు. ఇదిలా ఉండగా జంటనగరాలలో ఉన్న డంపింగ్ యార్డుల విషయంలో కూడా కమీషనర్ ప్రత్యేక శ్రద్దలు తీసుకుని ఎప్పటి కప్పుడు క్లీన్ చేయించి మా కార్మికులను ఆదుకోవాలని కూడా గోపి కోరారు. డంపింగ్ యార్డులలో గుట్టలు గుట్టలుగా చెత్త పేరుకుపోయి కార్మికులు నానా అవస్థలకు గురవుతున్నారని, అలాగే స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూనియన్ నేతలు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎత్తరి గోపితో పాటు వైస్ చైర్మన్ పులిగిరి, కన్వీనర్ గుడ్డిమల్కాపూర్ యాదగిరి, కో కన్వీనర్ బాలానగర్ కుమార్, అంజన్న తదితరులు జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. యూనియన్ నాయకులు సమర్పించి వివరించిన విషయాలకు కమీషనర్ సానుకూలంగా స్పందించారని కూడా వివరించారు. చెత్త సేకరణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ చైర్మన్ ఎత్తరి గోపి .వైస్ చైర్మన్ పులిగిరి. కన్వీనర్ యాదగిరి. కో కన్వీనర్ బాలానగర్ బి. కుమార్. అంజన్న. యూనియన్ నేతలు కలిసి జీహెచ్ఎంసీ కొత్తగా చార్జ్ తీసుకున్న కమిషనర్ కి స్వచ్ ఆటో కార్మికుల సమస్య మీద వారికి విజ్ఞప్తి పత్రం అందజేశారు.

# అక్రమ రోడ్డు త్రవ్వకాలను అడ్డుకున్న కాలనీ వాసులు





శేరిలింగంపల్లి నీలగిరి వార్తా

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి కాలనీ వాసులు అక్రమ రోడ్డు త్రవ్వకాన్ని ఆపి తమ నిరసన వ్యక్తం చేశారు. అకారణంగా గురువారం ఉదయమే ప్రోక్లైన్ తో వచ్చి కాలనీ వాసులకు ఎవరికి సమాచారం ఇవ్వకుండా రోడ్డు త్రవ్వకాలను మొదలు పెట్టారు. ఇది చూసిన ' కాలనీ వాసులు పనులు నిలిపివేశారు. కొందరు కాలనీ వాసులు బిజిపి సీనియర్ నాయకుడు రవి కుమార్ యాదవ్‌కి సమాచారం అందించారు.

**రవి కుమార్ కాలనీ సందర్శన :**

శుక్రవారం ఉదయమేర్ బిజి పి సీనియర్ నాయకుడు రవికుమార్ యాదవ్ ఏ ఈ రాజశేఖర్‌తో కలిసి కాలనీ సందర్శించి కాలిని విషయాలను ఏ ఈకి వివరించారు ఎంపి విశ్వేశ్వర్ రెడ్డితో మాట్లాడిన తర్వాత చెప్తాను అంతవరకు పనులు మొదలు ప్రారంబించ వద్దు అని తెలిపారు

**కాలనీ వాసుల అభిప్రాయం.:**

కాలనీ వాసులు మాట్లాడుతూ మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోము అని చెప్పారు లింగంపల్లి అండర్ బ్రిడ్జి దగ్గర త్రవ్వకాలను జరిపి దాదాపు రెండు సంవత్సరాలు దాటింది. సగం తవ్వి పెండింగ్ లొ పెట్టారు. ఇది కూడా అంతే అప్పుడు బయటికి కారుకదా కాలు కూడా బయట పెట్టలేము అని వివరించారు. ఏ ఈ నీ వివరణ అడిగితే నాకేం తెలియదు పై నుండి ఆర్డర్ అని తెలిపారు.

# పైన పటారం - లోన లోటారం ఇది ప్రస్తుత ప్రభుత్వ పనితీరు

**- లింగంపల్లి రైల్వే బ్రిడ్జి “కింద నీరు ఆగుతుందని , పక్కకు మళ్లించేనట్టే మళ్లించి అదే నాలా లోకే పంపుతున్న తీరు**

**- సమస్యను పక్క దోవ పట్టించి చేతులు దులుపుకునే వైనం**

**- శాశ్వత పరిష్కారం దొరికితేనే పనులు మొదలు పెట్టండి, ప్రజాధనం వృథా చేయవద్దు**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ రవి కుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గత కొన్నేళ్లుగా లింగంపల్లి రైల్వే బ్రిడ్జి కింద చిన్న వర్షానికే నీరు ఆగటం రాకపోకలకు అంతరాయం కలగటం జరుగుతుంది, ఎన్నో సార్లు కంప్లైంట్స్ ఇచ్చి, సందర్శనల అనంతరం నిధులు మంజూరు చేసి గత 2,3 రోజుల నుండి పనులు ప్రారంభించారు, ఎలా మల్లించబోతున్నారోనని స్థానిక కాలనీల నాయకులు,ప్రజలు తెలుసుకోగా వారికి షాక్ అయ్యి సమాధానం దొరికింది, స్థానిక కాలనీల వాసులు, నాయకులు రవికుమార్ యాదవ్ కి సమస్య వివరించగా లింగంపల్లి రైల్వే బ్రిడ్జి నాలా పనులను లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, స్థానిక కాలనీల వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలిగాని ఇక్కడ నీళ్లు నిలవకుండా వేరే దగ్గర సమస్య సృష్టిస్థాం అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు, ఉన్న నాలా విస్తరణ చేయకుండా డ్రెయిన్ మళ్లింపు పనులు ఎలా చేపడతారని , సరైన ప్రణాళిక తో పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఈ విషయాన్ని పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కూడా చర్చించి జోనల్ కమిషనర్ ని కలిసి స్థానిక కాలనీవాసుల నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని పనులు చేపట్టేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, కృష్ణా రెడ్డి, సుదర్శన్ రావు, వెంకటేశ్వరరావు, సోమయ్య యాదవ్, శ్రీను, నరసింహ యాదవ్, కిషోర్ , కృష్ణ, విజయ్, స్థానిక కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆవరణలో ఎస్ఎఫ్సి నిధులతో సీసీ రోడ్డు భూమి పూజ



## మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి :

వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మట్టితో ఉన్న రోడ్డు వర్షాకాలంలో వర్షాల కారణంగా మొత్తం బురదమయం అవడంతో పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మరియు వాహనదారులకు మున్సిపల్ సిబ్బందికి ఇబ్బంది అవుతుందని గత రెండు నెలల క్రితం మున్సిపల్ సాధారణ సమావేశంలో ఇట్టి అంశాన్ని పెట్టి ఆమోదించుకొని ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని మున్సిపల్ కార్యాలయం ముందు నుండి మెయిన్ రోడ్డుకు ఆనుకొని సీసీ రోడ్డు పోయడం జరుగుతుందని ఇప్పటికే మా మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో విలీన గ్రామాల్లో మరియు అన్ని వార్డులలో సీసి రోడ్లు మరియు డ్రైనేజీలు దాదాపు 70 శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని ఇంకా మిగిలిపోయిన పనులకు అవసరమైన నిధుల కోసం గౌరవ స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కిలి విన్నవించడం జరిగిందని వారు కూడా స్థానికులంగా స్పందించి ప్రభుత్వం నుండి నిధుల మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలియడం జరిగింది వేములవాడ పట్టణాన్ని అన్ని వార్డులను విలిన గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని అవసరం ఉన్నచోట సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మిస్తామని వేములవాడ పట్టణ సమగ్ర అభివృధే ధ్యేయంగా మా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తుందని కాంట్రాక్టర్ నాణ్యతతో త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ రెడ్డి వైస్ చైర్మన్ బింగి మహేష్ స్థానిక కౌన్సిలర్ అన్నారం ఉమా శ్రీనివాస్ గౌరవ కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ సభ్యులు ఏఈ నరసింహస్వామి టిపిఓ ఆన్సర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిల్వ ఉంచిన బాణ సంచా స్వాధీనం



శేరిలింగంపల్లి. సంగారెడ్డి నీలగిరి వార్త

రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ నగర్ వద్ద అక్రమంగా నిలువ ఉంచిన పలు రకాల బాణాసంచాను స్వాధీనం పోలీసులు చేసుకునారు. బాణాసంచా ను నిల్వ ఉంచిన అశోక్ నగర్ కు చెందిన వై. ఆదినారాయణ (38) పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# వ్యక్తి అదృశ్యం

హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 25):



ఇంట్లో భార్యతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీసు స్టేషను పరిధిలో చోటు చేసుకుంది. ఠాణా హౌస్ అదికారి పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ లోని సామ నగర్ కు చెందిన దేవాచారి (25) ఈ నెల 23న,రాత్రి 10-30 గంటల సమయంలో బార్యతో గొడవ పడి ఇంట్లో నుండి వెళ్ళి, ఎంతకీ తిరిగి ఇంటికి రాకపోవడంతో అందోళనకు గురైన భార్య చుట్టు పక్కల, బందువులలో ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆడ్మిన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

# మెగా రక్తదాన శిబిరం ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి: సిఐ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రజలకు తెలియ జేయునది ఏమనగా పోలీస్ అమర వీరుల దినోత్సవం లో భాగంగా తేదీ 26 రోజున ఉదయం 9.00 గంటలకు సిరిసిల్లలోని పద్మనాయక కళ్యాణ మండపంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఉన్నందున ప్రజలు అందరూ స్వచ్ఛందంగా ఇట్టి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ఓమిని వ్యాన్ బైక్ ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటనలో భాగంగా తంగళ్ళపల్లి మండలంలో పర్యటించినప్పుడు జరిగిన సంఘటన మూడు అంబులెన్స్‌లను తెప్పించి మెరుగైన చికిత్స కోసం హాస్పటల్ కు పంపినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల రామచంద్రపూర్ గ్రామాల మధ్య సంఘటన బైక్ మీద ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు క్షతగాత్రులు నర్సింహులపల్లె గ్రామానికి చెందిన వారిగా సమాచారం అదే సమయంలో సిరిసిల్ల పట్టణంలో పలు కార్యక్రమంలో పాల్గొని హైదారాబాద్ బయలుదేరుతున్న ఎమ్మెల్యే కేటీఆర్ అక్కడ ఆగి ఘటన స్థలం నుండే వెంటనే 108 కాల్ చేసి క్షతగాత్రులను మూడు అంబులెన్స్ లలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించినా కేటీఆర్ ప్రత్యేక పరీక్ష నిర్వహించి మెరుగైన వైద్యం చేయాలని వైద్య సిబ్బందిని కోరిన సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



